# పెట్టుబడిదారి విధానం - పారిశ్రామిక విప్లవం

1. పెట్టుబడిదారి విధానమంటే?

– వ్యాపారస్తులు పెట్టుబడి పెట్టి, కార్మికులకు జీతాలిచ్చి వస్తువులను ఉత్పత్తి చేసి మార్కెట్లో అమ్మటం

2. పెట్టుబడిదారి విధానంలో ఉత్పత్తి సాధనాలపై పూర్తి అధికారం కలవారు?

– పెట్టుబడి దారులు

3. పెట్టుబడిదారి విధానం (Capitalism) ప్రధాన లక్ష్యం?

– లాభాలను ఆర్జించడం

4. హబ్సన్ దృష్టిలో పెట్టుబడిదారి విధానం అంటే?

– ఉత్పత్తి సాధనాల, శ్రమశక్తిల పరస్పర కలయిక

5. పెట్టుబడిదారుడు తన లాభాలను ఎలా ఉపయోగిస్తాడు?

– మరిన్ని లాభాలను సంపాదించడానికి

6. ఆర్థిక రంగంలో దేశసంపద కొందరి చేతుల్లోనే కేంద్రీకృతమవడానికి గల కారణం?

– పారిశ్రామిక విప్లవం (Industrial Revolution)

7. ప్రపంచంలో మొదటి పారిశ్రామిక దేశంగా గుర్తింపు పొందింది?

– ఇంగ్లండ్

8. బానిస వ్యవస్థ ఏర్పడటానికి ప్రధాన కారణం?

– పారిశ్రామిక పెట్టుబడిదారి విధానం

9. వస్తూత్పత్తి సాధనాలు ప్రభుత్వాధీనంలో ఉండటాన్ని ఏమంటారు?

– సామ్యవాదం(Socialism)

www.sakshieducation.com

10. ఉత్పత్తి సాధనాల ద్వారా లభించిన సంపద ప్రజలందరికి సమానంగా ఎప్పుడు చెందుతుంది?

– పరిశ్రమలను జాతీయం చేయడం ద్వారా

11. మొట్టమొదటి కార్మిక చట్టంను ఎప్పుడు, ఎక్కడ చేశారు?

– 1802లో ఇంగ్లండ్‌లో

12. చిన్నపిల్లలు గనుల్లో పనిచేయడాన్ని నిషేధించిన మొట్టమొదటి చట్టం?

– 1819 కార్మిక చట్టం (ఇంగ్లండ్)

13. ప్రపంచంలో కార్మికులు సమ్మెహక్కు ఏ సంవత్సరంలో పొందారు?

– క్రీ.శ. 1929 (ఇంగ్లండ్)

14. ప్రపంచ కార్మిక ఉద్యమాలపై గణనీయమైన ప్రభావం చూపినది?

– కారల్‌మార్క్స్ సామ్యవాదం

15. పారిశ్రామిక విప్లవం అంటే (Industrial Revolution)?

– వస్తూత్పత్తి విధానంలో కలిగిన సంచలనాత్మకమైన మార్పు

16. ఫ్యూడలిజం (feudalism) అంటే?

– భూస్వామ్య విధానం

17. ప్రపంచంలో పారిశ్రామిక విప్లవానికి కేంద్రస్థానమైన దేశం?

– ఇంగ్లండ్

18. పారిశ్రామిక విప్లవం వల్ల జరిగిన విప్లవాత్మక మార్పు?

– వస్తువుల ఉత్పత్తులు విరివిగా పెరగడం

19. ఇంగ్లండ్‌లో పారిశ్రామిక విప్లవం ఎపుడు ఆరంభమయింది?

– క్రీ.శ. 18వ శతాబ్దంలో

20. స్పిన్నింగ్ జెన్ని (నూలు వడికే యంత్రం) ని కనిపెట్టినవారు?

– జేమ్స్ హార్‌గ్రీవ్స్ (1770)

www.sakshieducation.com

21. జలశక్తితో నడిచే మగ్గాన్ని కనుగొన్నది?

– రిచర్డ్ ఆర్క్‌రైట్

22. విద్యుత్‌తో నడిచే మరమగ్గాన్ని (Power loom) కనిపెట్టినవారు?

– కార్ట్ రైట్ (1785)

23. నూలు ఉత్పత్తిని అధికం చేసిన మెరుగైన మ్యూల్ యంత్రాన్ని కనుగొన్నవారు?

– సామ్యూల్ క్రాంప్టన్

24. ముడిపత్తి నుంచి గింజలను వేరుచేసే కాటన్ జిన్ యంత్రాన్ని కనుగొన్నవారు?

– ఎలీవిట్నీ (1793)

25. ఆవిరి యంత్రాన్ని ఆవిష్కరించినవారు?

– జేమ్స్‌వాట్ (1769)

26. ఆవిరిశక్తి ద్వారా నడిచే వాహనాన్ని కనుగొన్నవారు?

– జార్జ్ స్టీఫెన్‌సన్ (1814)

27. ప్రపంచంలో మొదటి రైలు లివర్‌పూల్ నుంచి మాంచెస్టర్ వరకు ఎప్పుడు ప్రయాణించింది?

– 1830లో

28. మనదేశంలో క్రీ.శ. 1853లో మొదటి రైలు మార్గం వేయించిన వైశ్రాయ్?

– లార్డ్ డల్హౌసీ

29. ఇంగ్లండ్‌లో భద్రమైన రోడ్ల నిర్మాణానికి అనువైన పద్ధతులను ప్రవేశపెట్టినవాడు?

– జాన్ మెక్‌డమ్

30. రోలాండ్ పౌల్ వార్తలను సులభంగా అందించడానికి ప్రవేశపెట్టిన పద్ధతులు?

– పెన్ని తపాల పద్ధతి, పోస్ట్‌కార్డ్ పద్ధతి

31. పారిశ్రామిక విప్లవం తర్వాత ఇంగ్లండుకు ప్రధాన పోటీదారుగా నిలిచిన మొదటి దేశం?

– జర్మనీ

www.sakshieducation.com

**32. కొద్దిమంది చేతుల్లోనే సంపద కేంద్రీకృతమవడాన్ని ఏమంటారు?**

– పెట్టుబడిదారి విధానం

**33. రష్యా విప్లవం ఏ సంవత్సరంలో జరిగింది?**

– 1917

**34. ప్రపంచపు కర్మాగారం (Workshop of the world) గా పేరుగాంచిన దేశం?**

– ఇంగ్లండ్

www.sakshieducation.com